# యూనిట్-3 ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణలు

1. భూసంస్కరణలపై ఐక్యరాజ్య సమితి నిర్వచనం?

**జ: భూమి పంపిణీతో పాటు కౌలు పరిమాణం, కౌలు భద్రత, కౌలు సంస్కరణలు, సాంకేతిక మార్పులు, సహకార సంఘాల వృద్ధి, రైతులకు రుణ సదుపాయం మొదలైనవి కల్పించడమే భూసంస్కరణలు.**

2. భూసంస్కరణల అంతిమ లక్ష్యం?

**జ: భూమిని పునఃపంపిణీ చేయడం**

3. భూసంస్కరణల నినాదం?

**జ: దున్నే వాడిదే భూమి**

4. భూసంస్కరణల లక్ష్యాలు?

**జ: సామాజిక న్యాయం, సాంఘిక భద్రత, ఆదాయ అసమానతలు తొలగించడం**

5. ప్రపంచంలో మొదటిసారి భూసంస్క రణలు ప్రవేశపెట్టిన దేశం? **జ: రోమ్**

6. భూసంస్కరణలు విజయవంతంగా అమలు చేసిన దేశం? **జ: చైనా**

7. భారత్‌లో భూసంస్కరణలు ప్రారంభిం చిన మొదటి రాష్ట్రం? **జ: బీహార్**

8. భారత్‌లో భూసంస్కరణలు విజయ వంతంగా అమలు చేసిన రాష్ట్రం?

**జ: పశ్చిమ బెంగాల్**

9. భూసంస్కరణల దశాబ్దం ఏది?

**జ: 1950**

10. మొదటి భారత రాజ్యాంగ సవరణ దేనికి సంబంధించింది?

**జ: భూసంస్కరణలు (1951)**

11. పై సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చిన నూతన షెడ్యూల్? **జ: 9వ షెడ్యూల్**

12. 9వ షెడ్యూల్ ప్రత్యేకత?

**జ: ఈ షెడ్యూల్‌లోని అంశాలు న్యాయసమీక్ష పరిధిలోకి రావు**

13. భూసంస్కరణలకు సంబంధించిన రాజ్యాంగ సవరణలు?

జ:1) 1వ రాజ్యాంగ సవరణ చట్టం–1951

2) 47వ రాజ్యాంగ సవరణ చట్టం – 1984

3) 66వ రాజ్యాంగ సవరణ చట్టం – 1995

14. భూసంస్కరణలపై ప్రపంచబ్యాంకు నిర్వచనం?

**జ: కమతాల పరిమాణం, ఆదాయ పంపిణీలో మార్పుల ద్వారా వ్యవసాయ రంగంలో నిర్మాణాత్మక మార్పులు తెచ్చే సాధనమే భూసంస్కరణలు**

15. భారత ప్రణాళికా సంఘం భూసం స్కరణలపై పేర్కొన్న లక్ష్యాలు?

**జ:1. వ్యవసాయాభివృద్ధికి ఎదురయ్యే ప్రతి బంధకాలు తొలగించాలి.**

**2. వ్యవసాయ రంగంలోని అన్ని రకాలైన దోపిడీలు, అన్యాయాలను తొలగించి దున్నే వాడికే భూమి ఇవ్వాలి.**

16. భూసంస్కరణ అమల్లో రకాలు ఎన్ని?

**జ:3**

**1) మధ్యవర్తుల తొలగింపు**

**2) కౌలు సంస్కరణలు**

**3) కమతాల గరిష్ట పరిమితి**

17. భూసంస్కరణల అమల్లో పూర్తిగా విజయవంతమైంది?

**జ:మధ్యవర్తుల తొలగింపు**

18. భారతదేశంలో బ్రిటిషర్లు ప్రవేశపెట్టిన భూవిధాన పద్ధతులు?

**జ:** 1) రైత్వారీ 2) జమీందారీ 3) మహల్వారీ

19. రైత్వారీ విధానం ప్రవేశ పెట్టింది?

**జ: థామస్ మన్రో (1792)**

20. జమీందారీ విధానం ఎవరు ప్రవేశ పెట్టారు?

**జ: కారన్‌వాలీస్ (1793)**

21. మహల్వారీ విధానం ప్రవేశపెట్టింది?

**జ:విలియం బెంటింక్ (1833)**

22. జమీందారీ విధానానికి మరో పేరు?

**జ:శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతి**

23. జమీందారీ విధానాన్ని మొదట ఎక్కడ ప్రవేశపెట్టారు? **జ: బెంగాల్, బీహార్**

24. మహల్వారీ విధానాన్ని మొదట ఎక్కడ ప్రవేశపెట్టారు? **జ: ఆగ్రా, ఔద్**

25. రైత్వారీ విధానాన్ని మొదట ఎక్కడ ప్రవేశపెట్టారు? **జ: మద్రాస్, బాంబే**

26. ఆంధ్రప్రాంతంలో రైత్వారీ విధానాన్ని ఎపుడు ప్రవేశపెట్టారు?

**జ:1812లో థామస్‌మన్రో**

27. రైత్వారీ విధాన ముఖ్య ఉద్దేశం?

**జ:రైతుకు, ప్రభుత్వానికి మధ్య ప్రత్యక్ష సంబంధం నెలకొల్పటం, (భూమిశిస్తు నేరుగా ప్రభుత్వానికి చెల్లించడం)**

28. రైత్వారీ విధానంలో భూమి శిస్తు ఎలా నిర్ణయించేవారు?

**జ: భూసారం, ఉత్పత్తి వ్యయాన్ని దృష్టిలో పెట్టుకుని**

29. ప్రభుత్వానికి, రైతులకు మధ్యవర్తులుగా ఉన్న భూవిధాన పద్ధతులు ఏవి?

**జ: 1) జమీందారీ 2) మహల్వారీ**

30. మధ్యవర్తులు/జమీందారుల రద్దు లేదా ఎస్టేట్ రద్దు చట్టం ఎప్పుడు చేశారు?

**జ: 1948**

31. జాగీర్‌దారీ లేదా తెలంగాణ మధ్యవర్తుల రద్దు చట్టం ఎప్పుడు చేశారు?

**జ: 1949**

32. జమీందారీ రద్దు చట్టం – 1948 ఎప్పటి నుంచి అమలు చేశారు?

**జ: 1949, ఏప్రిల్ 19**

33. జమీందారీ రద్దు చట్టం 1948 అమలుకు నియమించిన అధికారి?

**జ: సెటిల్‌మెంట్ అధికారి**

34. జమీందారులకు నష్ట పరిహారం ఎంత ఇచ్చారు?

**జ: వార్షిక ఆదాయానికి 12.5 రెట్ల నుంచి 25 రెట్ల వరకు ఇచ్చారు.**

35. పై చట్టంలో భాగంగా ఏర్పాటు చేసినవి?

**జ: ట్రిబ్యునళ్లు**

36. ఈ చట్టంలో భాగంగా కౌలుదారులకు లభించినవి? **జ: పట్టాలు**

37. జమీందారి రద్దు చట్టంలో జమీందారుడిని ఏమని పిలిచారు?

**జ: ‘‘భూకామందు’’**

## 2008, గ్రూప్-2లో అడిగిన ప్రశ్నలు

1. ఏపీలో జమిందారీ పద్ధతిని ఏ చట్టం ద్వారా నిర్మూలించారు? **జ: 1948**

2. కోనేరు రంగారావు కమిటీ నివేదిక ప్రధానంగా దేనికి సంబంధించింది?

**జ:గరిష్ట పరిమితులు, మిగులు భూముల గురించి**

3. ఏపీలో గరిష్ట పరిమితుల (వ్యవసాయ కమతాల) చట్టాన్ని సవరించి తక్షణంగా గరిష్ట పరిమితులను ఎప్పుడు తగ్గిం చారు? **జ: 1973**

4. రాష్ట్రంలో ఇటీవల సంవత్సరంలో సాగుభూమిలో ఆహార, ఆహారేతర ధాన్యాల నిష్పత్తి వరుసగా?

**జ: 66:34**

5. పోలవరం నీటి పథకం ఏ జిల్లాలో ఉంది?

**జ:పశ్చిమగోదావరి**

6. ఆర్థిక అసమానతలను తగ్గించే ప్రత్యక్ష పద్ధతి ఏది?

**జ:వ్యవసాయ భూమిపై గరిష్ట పరిమితి**

7. 2004–05లో రాష్ట్రంలో సాగైన భూమిలో మూడో భాగం కలిగిన అతి పెద్ద పంట?

**జ:బియ్యం (వరి)**

8. 2005-06లో ఆంధ్రప్రదేశ్ కమతాల సంఖ్య సుమారు? **జ: 120 లక్షలు**

9. 2005-06లో ఆంధ్రప్రదేశ్‌లో సగటు భూకమత పరిమాణం సుమారు?

**జ:1 1/4 హెక్టార్లు**

10. తెలంగాణలో మధ్యవర్తుల తొలగింపునకు ఆమోదం తెల్పిన చట్టం?

**జ:జాగీర్‌దారీ చట్టం -1949**

11. ఉపాంత వ్యవసాయ భూమి పరిమితి?

**జ:హెక్టారు కంటే తక్కువ**

12. ఆంధ్రప్రదేశ్ మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో సాగుబడి ప్రాంతం అనుపాతం వాటా సుమారు?

**జ: సగం**

13. నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఏ నదిపై నిర్మించారు?

**జ:కృష్ణా**

14. ఆహారధాన్యాలుగా కింది వాటిలో వేటిని పరిగణిస్తారు?

**1) గోధుమ, బియ్యం 2) పప్పులు**

**3) మిల్లెట్లు 4) పైవన్నీ**

**జ:4**

15. ఆంధ్రప్రదేశ్‌కు అనల్పమైన వర్షపాతం ప్రధానంగా?

**జ:నైరుతి రుతుపవనాల వల్ల**

16. ఇటీవల ఏడాదిలో ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం సాగుబడి (సాగుభూమి) విస్తీర్ణంలో ట్యాంకుల వాటా?

**జ:10 శాతం**

17. ఆంధ్రప్రదేశ్‌లో అధిక సంఖ్యలో ఉన్న వ్యవసాయ కమతాలు?

**జ:సన్నకారు,చిన్నకారు రైతులవి**

18. ఆంధ్రప్రదేశ్‌లో చట్టం ప్రకారం ఒక కుటుంబం కలిగి ఉండాల్సిన గరిష్ట భూపరిమితి?

**జ:కె.శ్రేణి భూమి 54 ఎకరాలు**

19. రాష్ట్రంలో వ్యవసాయంలో పాటిస్తున్న శ్రీ "పద్ధతి పూర్తి అర్థం?

**జ:సిస్టమ్ ఆఫ్ రైస్ ఇటెన్సిఫికేషన్**

20. వేరుశనగ ఏక పంటగా వేసే జిలా?

**జ:అనంతపూర్**

21. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ భౌగోళిక విస్తీర్ణంలో అడవుల అనుపాతం

**జ:4వ భాగం**

22. ఆంధ్రరైతులు సంస్థాపరమైన పరపతిని దేని నుంచి పొందుతారు?

1)వాణిజ్య బ్యాంకులు

2) ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులు

3) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

4) పైవన్నీ

**జ:4)**

23. భారతదేశంలో మిరప పంట విస్తీర్ణం, ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ స్థానం?

**జ:మొదటి స్థానం**

24. 1894 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వానికి దేని కోసం భూమిని తీసుకునే అర్హత ఉంది?

**జ:ప్రజల ఉపయోగానికి ఎవరి నుంచైనా**

25. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా?

**జ:వ్యవసాయిక ఆర్థిక వ్యవస్థ**

26. మొక్కజొన్న పంట ప్రధానంగా ఏ ప్రాంతంలో సాగవుతుంది?

**జ:ఉత్తర తెలంగాణ**

27. 2001 జనాభా లెక్కల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా పనిచేసే వారిలో వ్యవసాయ కూలీల వాటా సుమారుగా?

**జ:2/3 వ భాగం**

28. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం ఉత్పాదకత సుమారుగా?

**జ:2700 కిలోలు/హెక్టార్లు**

SAKSHI

SAKSHI